


సోమవారం | 10 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 3


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అఖండ విజయం కాంగ్రెస్ పార్టీదే

- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తో కలిసి విస్తృత ప్రచారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా గురువారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి విస్తృత ప్రచారం చేశారు. అందులో భాగంగా కొల్లూరు డబల్ బెడ్రుమ్ ఏరియాలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ప్రసంగించారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఎన్నికలు రాగానే ఆర్భాటం చేసే బిజెపి ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఇదే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పాలనలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిందని, దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ చేసి అండగా నిలిచినట్లు తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా, బిఎస్ఎన్ఎల్ ఇతర కమ్యూనికేషన్ వ్యవస్థల బలోపేతానికి ముమ్మర కృషి జరుగుతున్నట్లు వివరించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విపక్ష పార్టీలు ఎన్నికుయుక్తులు పన్నినా రాబోయే అఖండ విజయం కాంగ్రెస్ పార్టీదే అని సభాముఖంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా రోడ్డు మీద గుంతల పూడ్చివేత





**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** స్వచ్ఛందంగా రోడ్డు గుంతలు పూడ్చడం సామాజిక బాధ్యతతో కూడిన చర్య, దీని ద్వారా గ్రామ బిఆర్ఎస్ నాయకులు స్వయంగా సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డుపై అనేక చోట్ల ఏర్పడిన గుంతలు రహదారులను మరమ్మతు చేపట్టిన,ఖమ్మం జిల్లా రఘునాధపాలెం పరిధిలోని చిమ్మపూడి పాపటపల్లి, ప్రధాన రహదారిలో కోయచలక గ్రామం వద్ద రోడ్డుమీద ప్రమాదకరంగా రాత్రివేళ దగ్గరగా వచ్చేంతవరకు గుంతలు కనిపించక పోవడంతో కొన్ని బైక్ ప్రమాదాలు కూడా సంభవించాయి. మరీ పెద్ద ప్రమాదాలకు ఈ గుంతలు దారి తీయకూడదు అనే ఉద్దేశంతో ఈరోజు స్వచ్ఛందంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది..ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి. దింతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇది గమనించిన రేగులచలక దొండపాటి రమేష్,ఇంటి ముందు ప్రమాదకరమైన గుంటను, కోయచలక, రేగులచలక అంబేద్కర్ సెంటర్ వద్ద గుంట ,బస్టాండ్ సెంటర్ లో గల పెద్ద గుంటను కాంక్రీట్ తో పతిష్టంగా పూడ్చి చేయడం జరిగింది. అదేవిధంగా కోయచలక బీసీ కాలనీలో ప్రధాన రోడ్డుకు లింకు రోడ్డుకు మధ్య కనెక్షన్ ( ర్యాంప్ లు ) సరిగ్గా లేకపోవడంతో బైకులు స్కిడ ఈ కార్యక్రమానికి నాకు సహకరించిన రేగులచలక గ్రామ మాజీ ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్, నున్న వెంకటేశ్వర్ రావు ,కొర్లపాటి రామారావు, తోట వెంకటేశ్వర్, పలువురు గ్రామస్తులు, వాహనదారులు రోడ్డు మరమ్మతులు చేపటం వల్ల ఆనందం వ్యక్తం చేశారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలుగా పలువురు అభినందించారు.

# అయ్యప్ప దీక్ష భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన సుమన్, దివ్య దంపతులు

**సత్తుపల్లి నవంబర్10(ప్రజా జ్యోతి):** కుక్కడపు సుమన్ కుమార్, శ్రీదివ్య దంపతుల ఆధ్వర్యంలో విఠల్ రావు, నాగమణి దంపతుల సహకారంతో అయ్యప్ప స్వామి దీక్ష భక్తులకు అన్నప్రసాద ఆదివారం వితరణ చేశారు. పట్టణములోని మెట్టఆంజనేయ స్వామి ఆలయంలో గురుస్వామి ద్రోణమ్ రాజు మల్లికార్జునరావు పర్యవేక్షణలో అయ్యప్ప మాలను ధరించిన భక్తులకు బిక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని 5వ సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. అన్న ప్రసాద వితరణ అనంతరం వచ్చినవారికి తాంబూలం అందించి సత్కరించారు . ఈ కార్యక్రమంలో దూబగుంట్ల భాస్కరరావు, కళ్యాణి దంపతులు, సత్యవతి, బండారు ఉమామ హేశ్వరరావు, సంధ్యారాణి దంపతులు, సాయి శ్రీరామ్, సాయి మనస్విని, నిత్యశ్రీ, శ్రీ రఘునందన్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# వన సమారాధన ముగింపు విందులో 15 వేల మందికి పైగా ఆర్యవైశ్యలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆదివారం ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి తోటలో ఆర్యవైశ్య వన సమారాధన అత్యంత వైభవోపేతంగా ముగిసింది. ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం, వన సమారాధన ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమానికి ఖమ్మం నగరం నుంచే కాక ఉభయ ఖమ్మం జిల్లాలోని ఆర్యవైశ్య సోదరులందరూ సుమారు 15 వేల మందికి పైగా హాజరై విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఉదయం ఏడు గంటల 30 నిమిషాల నుండి గోపూజ తో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం సుమారు 470 మంది జంటలతో సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకొని అటు తర్వాత శాస్త్రీయ నృత్యాలు పాటలతో ప్రతి 30నిమిషాలకు డ్రాలు తీసి బహుమతులు, వివిధ రకాలైన గేమ్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్య వైశ్య సోదరులందరూ కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేశారు మొదటి నుండి ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఉన్న చిన్ని కృష్ణరావు గారు మరియు ఆహ్వాన కమిటీ సభ్యులు అయినటువంటి కల్వకుంట్ల గోపాలరావు కార్యక్రమం విజయవంతం కావడంలో ఎంతో కృషి చేశారు. ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాలకవర్గం గోళ్ళ రాధాకృష్ణమూర్తి మాసెట్టి వరప్రసాద్ రాయపూడి రవికుమార్, రాయపూడి జయరాం,ఊటూరి లక్ష్మీనరసింహారావు, కూర శ్రీనివాస్,ఎడమ కంటి రామారావు, గుంటుపల్లి దివాకర్ గుప్తా, పబ్బతి ప్రదీప్, కందిబండ వేణుగోపాల్, ఇతర కార్యవర్గం అంతా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. నగరంలోని ఆర్యవైశ్య ప్రజలందరూ కూడా వచ్చి ఎంతో సంతోషంతో కమిటీ ని అభినందించారు.





# స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- _సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక నగరంలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐఎం కంమన్ డివిజన్ కార్యదర్శి వై విక్రం డిమాండ్ చేశారు స్థానిక 17వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ శాఖ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో నీ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు నగరంలో ని పలు డివిజన్ లలో స్థానిక సమస్యలు విలయతాండవంచేస్తున్నాయని ఆరోపించారు . రోడ్లు దెబ్బతిని ప్రజలు నరక యాతన పడుతున్నారని తెలిపారు అదే విధంగా సైడ్ రైలు శుభ్రం చేయకపోవడం వల్ల కంపు కొడుతున్నాయని పేర్కొన్నారు దీనివల్ల ఆయా డివిజన్లోని ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .అలాగే ఖాళీ స్థలాల్లో మొక్కలు పిచ్చి చెట్లు పెరగటం వల్ల దీనిని పట్టించుకునే కరువయ్యాడని విమర్శించారు.రోడ్లపై మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యాయని తెలిపారు .అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని ఇల్లు లేని పేదలకు ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.వెంటనే నగరంలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు యర్రా రంజిత్, చౌదరి, భడే మియా తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం స్థానిక లక్ష్మీ గార్డెన్స్ హాల్లో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి సరిత కుమారుడు తపన్ చేతక్ – నికిత ల రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజు, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకన్న, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వర రావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచితంగా గాలికుంటూ వ్యాధి నివారణ టీకా

- వేంసూరు మరియు ఎర్రగుంటపాడు గ్రామ పాడి రైతులకు

**వేంసూరు :నవంబర్ 9 ప్రజాజ్యోతి** వేంసూరు మరియు ఎర్రగుంటపాడు గ్రామాలలోగాలి కుంటూ వ్యాధి నివారణ టీకా చెయ్యకుండా మిగిలి ఉన్న అన్ని పశువులకు ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకా ల కార్యక్రమం ది: 11/11/2025 మంగళవారం నాడు ఉదయం చేయుచున్నాము కావున ఇట్టి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరు అని వేంసూరు పశువైద్య శాఖ వారు తెలియజేసారు,

# లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతం

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం రఘునాధపాలెం ఆర్ జి బి మామిడి తోటలో ఆదివారం లంబాడి కులా ఉద్యోగ , ఉపాధ్యాయ , రాజకీయ , వ్యాపార వర్గాలకు చెందిన వేలాది కుటుంబాలు ఏకమై కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా సాంప్రదాయ , సాంస్కృతిక పద్ధతిలో ఘనంగా జరుపుకున్నారు . మర్చిపోతున్న లంబాడీల వేసా, భాష , సంప్రదాయలను ఈతరం పిల్లలకు అర్ధమయ్యేలా కట్టుబాట్లను నేర్పించి ఉన్నత చదువులు చదివించి దేశానికి సమాజానికి ఉపయోగప





దేలా చూడాలి అన్నారు . రాజకీయ రంగంలో సైతం ఐక్యమత్యంగా ఉండి రాజాధికారం దిశగా అడుగులు వేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోరిక రాములు నాయక్ , కో కన్వీనర్ భూక్య మంగ్యా నాయక్ , ట్రెజరర్ మంగిలాల్ జాదవ్ , ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి , హరిప్రియ నాయక్ , ఖమ్మం మాజీ మేయర్ పాపాలాల్ , టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ , కుల సంఘం నాయకులు రాజకుమార్ జాదవ్ , బిక్షపతి రాథోడ్ , బాల్ సింగ్, . రమేష్ కిషన్ నాయక్ , దశరధి నాయక్ , చక్రవర్తి , హదిరామ్ , పాపాలాల్ , రామారావు , బన్సీ లాల్ , సీతారాం , దేవా సింగ్ , నాగు , దాసు , గౌతమి , జ్యోతి , ఇందిరా తదితరులు పాల్గొన్నారు .





# డాక్టర్ కోటా రాంబాబు ఆధ్వర్యంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**మధిర ప్రజా జ్యోతి :** మధిర మండలం సిరిపురం గ్రామంలో కె.వి.ఆర్ జనరల్ ఎమర్జెన్సీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు డా. కోట రాంబాబు తెలిపారు. స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స, ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా. యు.హర్షిత గారు మరియు డా.అరుణ కుమారి గారు వైద్య సేవలు అందించగా గర్భిణి స్త్రీలు వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు దాదాపు 150 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు అని తెలిపారు. అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ తీసి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కె.వి.ఆర్ హాస్పిటల్ నందు గైనకాలజిస్ట్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని కావున మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి.చీదిరాల వెంకటేశ్వరరావు వనమా పిచ్చయ్య కంటసాని అప్పారావు బలవంతపు రాజేష్ కారుమంచి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నవతరం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ఇంచార్జ్ మోహన్ జ్యోతి ల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** సామాజిక సేవ లో భాగంగా మండల పరిధిలో అనాధలకు అభాగ్యులకు నిరాశ్రయులకు చేయూతనిస్తున్న స్వచ్ఛంద సంస్థ నవతరం ఆధ్వర్యంలో నవతరం సోషల్ మీడియా ఇన్చార్జ్ మోహన్ జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవ ఆదివారం నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నవతరం ఉపాధ్యక్షులు కొర్లపాటి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి గద్దల శ్రీనివాసరావు కోశాధికారి సగుర్తి ముత్యాలరావు ఆర్గనైజర్ కుంపటి శ్రీనివాసరావు ఎర్రుపాలెం మండల పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి మారపాక బాబురావు ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు సీనియర్ ఆర్టిస్ట్ వసంత కుమార్ సగ్గుర్తి వెంకటేష్ బాబ్జి కోటా ప్రశాంత్ కోటా వంశీ తదితరులు పాల్గొని మోహన్ జ్యోతిలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# మధిర ప్రెస్ క్లబ్ వన మహోత్సవం విజయవంతమైన సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు కి ఘన సన్మానం

**మధిర ప్రజా జ్యోతి :** మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణాపురం మామిడి తోటలో వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన మధిర ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు గారిని మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చల్లా కుటుంబానికి అండగా మధుబాబు



**సత్తుపల్లి నవంబర్09(ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల జలగం నగర్ 1 లో నివాసం ఉంటున్న చల్ల రామంజి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందినారు. ఆదివారం ఆ విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధు మోహన్ రెడ్డి (మధుబాబు) యూత్ సభ్యులకు 50 కేజీలు బియ్యం వారి ద్వారా ఆ కుటుంబానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ నీరు పేదలుకు సహాయం చేసేందుకు నేను ఎప్పుడూ ముందు ఉంటానని, గంగారం గ్రామ ప్రజలందరికీ ఎప్పుడు ఎటువంటి ఇబ్బంది ఉన్నా అండగా ఉండి వారి యోగక్షేమాలే నాకు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ సభ్యులు ఉన్నారు.

## మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వన సమరాధన కార్యక్రమం వన మహోత్సవంలో ఆట పాటలతో సందడి చేసిన జర్నలిస్టులు





**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు మామిడి తోటలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు మామిడి తోటలోకి వెళ్లి అహ్లాదకరమైన వాతావరణం లో జర్నలిస్టు మిత్రులందరికీ కలిసి సందడి సందడి చేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసుకున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు సంఘసంస్కర్త లంకా కొండయ్య పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్ ప్రచార కార్యదర్శి అర్జున్ సహాయ కార్యదర్శులు వాసు, బాణాల రామకృష్ణ గౌతమ్ చారగుండ్ల నరసింహామూర్తి బాణాల శంకరాచారి మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులంతా ఐక్యంగా ఉండాలి : కూరాకుల

- **యాదవుల వన సమైక్య రాదన**

**సత్తుపల్లి నవంబర్09 (ప్రజాజ్యోతి)** యాదవులంతా ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. పట్టణంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో వాణి గురుకుల పాఠశాల ఆవరణలో కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టుకు పూజలు చేసి, గోమాత పూజ, దీపారాధన కార్యక్రమాలతో పరిచయ వేదికను ప్రారంభించారు. యాదవులంతా ఆటపాటలతో



సందడి చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన కూరాకుల మాట్లాడుతూ అందరూ ఒక తాటిపై ఉండి, అన్ని రంగాలలో ముందుండాలని, యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలని, అందరికీ సూచించారు. చిన్న పెద్ద అందరూ కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులను ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి కోడి లింగయ్య గుమ్మా రోశయ్య, దొడ్డకుల గోపాలరావు, దూదిపాల రాంబాబు, జంగా సత్యనారాయణ, దూదిపాల నరసింహారావు, ఇమ్మడి నరసింహారావు, తెల్ల గోర్ల కృష్ణారావు, కాలంగి గురవయ్య, మాజీ జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, చెక్కిలాల లక్ష్మణరావు, బండారు శరత్ చంద్ర, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.





# ఎల్ఐసి కి పునాదులుగా వున్న ఏజెంట్లను నష్ట పరచడమే కేంద్ర ప్రభుత్వం ఎజెండా

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఎల్ఐసిని కార్పోరేట్ల పరం చేయడానికి అడుగడుగునా అడ్డు పడుతున్న ఎల్ఐసి ఏజెంట్లను నష్ట పరచడమే కేంద్ర ప్రభుత్వం యొక్క ఎజెండాగా మారిందని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి పి.జి.దిలీప్ విమర్శించారు. ఖమ్మంలో జరుగుతున్న ఎల్ఐసి ఎఒఐ సౌత్ సెంట్రల్ జోనల్ 6వ మహాసభల రెండవరోజు మహాసభ ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల పొదుపు విధానానికి ఎల్ఐసి ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. అటువంటి ఎల్ఐసిని కేవలం కొందరు కార్పోరేట్ సంస్థల యజమానుల కోసం ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఐఆర్డిఎఐ ని అడ్డు పెట్టుకొని ఏజెంట్లకు నష్టం కలిగించే పనులు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఏజెంట్ల కమీషన్ తగ్గించడం, క్లా-బ్యాక్ కమీషన్ విధానం తీసుకుని రావడం, బీమా సుగం







పోర్టల్ ప్రతిపాదన, పాలసీ పోర్టబిలిటి, కమీషన్ విధానం మ్యూచువల్ ఫండ్ కంపెనీల మాదిరిగా వుండాలనే ప్రతిపాదన మొదలైనవన్నీ ఇందులో భాగమేనన్నారు. ఇది ఏజెంట్లకు పరీక్షా సమయమని, ఇటువంటి సమయంలోనే ఏజెంట్ల ఐక్యత చాటాలన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న యూనియన్ సభ్యత్వాన్ని మూడు రెట్లు పెంచుకోవాలన్నారు. ఎల్ఐసి ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను పాలసీ దారులు కూడా వివరించి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆల్ ఇండియా అధ్యక్షులు సురజిత్ కుమార్ బోస్, జోనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యల్.మంజునాథ్, పి.యల్.నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాళ్ళూరి శ్రీనివాస రావు, తన్నీరు కుమార్ తదితరులు పాల్గొన్నారు. జోనల్ కమిటి నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బి.జయరామ, పి.యల్.నరసింహారావు మహాసభ 141 మందితో నూతన కౌన్సిల్, 69 మంతో కమిటీని, 27 మందితో ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా బి.జయరామ, ప్రధాన కార్యదర్శిగా పి.యల్.నరసింహారావు, ట్రెజరర్ గా వలి మొహిద్దీన్, ఉపాధ్యక్షులుగా టి.కోటేశ్వరరావు, డి.సి.శివమూర్తి, తాళ్ళూరి శ్రీనివాసరావు, టి.నాగరత్నమ్మ, జి.శ్రీనివాస్, కె.రామనర్సయ్య, యం.నాగరాజు, ఆర్.శివ రుద్రమ్మ, యస్. లింగవాడియా, ఎ.యస్.లోకేష్ షెట్టర్, కార్యదర్శులుగా కె.కృష్ణా రెడ్డి, జి.రవికిషోర్, సి.ప్రదీప్, తన్నీరు కుమార్, యన్.ఆర్.ఠాగూర్, జి.జి.సవిత, యం.అరుణ, కె.ఉదయలక్ష్మి బి.వెంకట్రావు ఎన్నికయ్యారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను గెలిపించండి : మధుబాబు



**సత్తుపల్లి నవంబర్09(ప్రజా జ్యోతి)** గంగారం గ్రామ ప్రజలారా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఈనెల 11 వ తారీఖున జరిగే ఉప ఎన్నికల్లో, గంగారం గ్రామంలో గల ప్రతి ఒక్కరికి తెలియజేయునది ఏమనగా, మీ బంధువులు చుట్టాలు ఎవరు ఉన్నా నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, హస్తం గుర్తు 2 వ నెంబర్ పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గంగారంలోని గ్రామ ప్రజలకు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే నిరుపేదలకు అభివృద్ధి జరుగుతుందని, ప్రతి నిరుపేద అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని తెలియజేశారు.